### సొంత భవనం సంతోషం..



జైనూర్, అక్టోబర్ 15 : మాది జైనూర్ మండలంలోని గౌరీ గ్రామం. నేను సూరజ్ మహిళా సంఘంలో ఉన్నాను. నేనే అధ్యక్షురాలిని. 2005 నుంచి ఈ సంఘంలో పనిచేస్తున్నా. ఏ ప్రభుత్వం వచ్చినా మాకు తగిన న్యాయం చేయలేదు. కేసీఆర్ సార్ ఆదివారం మ్యానిఫెస్టో విడుదల చేశారు. అందులో మా మహిళా సంఘాలకు సొంత భవనాలు ఇస్తానని ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి మా సూరజ్ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**- గాయికవాడ్ సుశీల, గౌరీ గ్రామం, జైనూర్**

### ప్రజామోదమైన మ్యానిఫెస్టో..



తాండూర్, అక్టోబర్ 15 : ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల మంచికే. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పతకాలు చేపట్టి వాటిని అమలు పరిచి, ప్రజల మనసు గెలుచుకున్నది. ఇప్పుడు ప్రజలకు ఆమోదయోగ్యమైన హామీలతో మ్యానిఫెస్టో ప్రకటించి, అందరి మన్ననలు పొందారు. వన్‌సైడ్ వార్‌లా ఏ హడావుడి లేకుండా ఈ ఎన్నికలు జరగుతాయి. ప్రజలు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కచ్చితంగా పట్టం కడ్తారు.

**- వీరబత్తిని సుధాకర్, టైలర్, తాండూర్**

### రెసిడెన్షియల్ విద్యకు పెద్దపీట..



చెన్నూర్ టౌన్, అక్టోబర్ 15 : తెలంగాణ ప్రభుత్వం రెసిడెన్షియల్ విద్యకు పెద్దపీట వేస్తున్నది. రెసిడెన్షియల్ విద్యావిధానం సత్ఫలితాలనిస్తున్నది. మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. వెనుకబడిన తరగతుల వారికి ఇప్పటికే ఈ విద్యను అందుబాటులోకి తెచ్చారు. అగ్రవర్ణ పేదలకు సైతం స్కూళ్లను ఏర్పాటు చేస్తామని, మ్యానిఫెస్టోలో ప్రకటించడం సంతోషంగా ఉంది. రాబోయే రోజుల్లో మరిన్ని విద్యాలయాలను నూతనంగా ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పడంతో పాటు రెసిడెన్షియల్ విద్య బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నది.

**- స్వయంభట్ల రఘురాం, రిటైర్డ్ ఉద్యోగి, చెన్నూర్**

### సార్‌ను గుండెల్లో పెట్టుకుంటాం..



తాండూర్, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ సార్‌ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటం. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో వృద్ధుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. వారికి అండగా గౌరవంగా ఉండేలా పింఛన్ అందించడం ఆనందంగా ఉంది. కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటా. పింఛన్‌దారులందరికీ సీఎం కేసీఆర్ దేవుడితో సమానం. ఎన్నికల సందర్భంగా మళ్లీ రెట్టింపు చేసి, మ్యానిఫెస్టోలో పెట్టడం భరోసాగా ఉంది. ఇలాంటి సాయాన్ని జన్మలో మరువలేం. ఇంత మంచి పనులు చేస్తున్న ప్రభుత్వానికి మేము అండగా ఉంటాం. నిజంగా ప్రతీ ఇల్లు సంతోషంగా ఉంటుంది.

**- బోర్లకుంట బాణయ్య, వృద్ధుడు, చౌటపల్లి, తాండూర్**

### జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట



జర్నలిస్టుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని మరోసారి రుజువు చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులకు కేసీఆర్ ఆరోగ్య రక్ష పేరిట రూ.15లక్షల వరకు అవకాశం కల్పించడం, రూ.400లకే గ్యాస్ సిలిండర్ వర్తింప చేస్తామని ప్రకటించడం హర్షనీయం. ఇప్పటికే చాలా జిల్లాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించింది. ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చొరవతో మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్ల స్థలాలు రానున్నాయి.

**- ఉమేశ్, ఐజేయూ(143), మంచిర్యాల జిల్లా కన్వీనర్.**

### పెట్టుబడి సాయం మహానందం..



తాండూర్, అక్టోబర్ 15 : పంటల సాగుకోసం పెట్టుబడి సాయం పెంచడం మహానందంగా ఉంది. ప్రజల కోసం పని చేసే బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ సార్‌ను ప్రజలెవరూ మరువరు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి. రైతుల పాలిట దేవుడు కేసీఆర్ సారు. రైతుల ఇండ్లల్లో ఇయ్యాల ఒక పండుగలా ఉంది. రైతులను అన్నివిధాలా ఆదుకునేందుకు ఇప్పటికే ఎకరాకు రూ.10 వేల సాయం అందించడంతో బీడు భూములన్నీ సాగులోకి వచ్చాయి. రైతుగా బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటా. ఆనాకాలం అత్తుందంటే పెట్టుబడి కోసం అరిగోస పడేటోల్లం. అప్పుల కోసం షావుకార్లు, పటేండ్ల దగ్గరికి వెళ్లాల్సి వచ్చేది. రైతుల గురించి కేసీఆర్ సార్ ఆలోచిత్తున్రు. ఇది కలా నిజమా అని నమ్మలేకపోతున్నాం. పెట్టుబడికి ఎకరానికి రూ.16 వేలు పంట సాయం అందించడం బాగా మంచిగుంది. తెలంగాణలో కేసీఆర్ సారే మళ్లీ అధికారంలోకి రావాలి. ఆయన సల్లంగుండాలే.

**- ముదాం భీమయ్య, రైతు, చౌటపల్లి, తాండూర్**

### సరైన సమయంలో సరైన నిర్ణయం..



తెలంగాణ ప్రభుత్వం అందరి మన్ననలు పొందేలా మ్యానిఫెస్టో రూపొందించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏది చేసినా ఆలోచించే చేస్తరు. ఎన్నికల్లో పోటీ చేసే నాయకులకు ఇది సరైన సమయం. తెలంగాణ ప్రభుత్వం ఇంతకాలం చేసిన అభివృద్ధి, పార్టీకి, అభ్యర్థులకు ఈ మేనిఫెస్టో ఎంతో మేలు చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం కనీవిని ఎరుగని రీతిలో దేశ చరిత్రలో ధైర్యంగా ఎవరూ చేయని విధంగా రెండు దఫాలు సిట్టింగ్ ఎమ్మెల్యేలకే బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చి బీ ఫారాలు ఇవ్వడం గర్వకారణం. గెలుపుపై ఆయనకు ఉన్న ధీమాతోనే ఒకే సారి 105 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయాలు, మంచి పనులు అభ్యర్థుల విజయానికి నాంది పలుకుతాయి.

**- గోకర్ణం జగన్‌మోహన్‌చారి, మెడికల్ వ్యాపారి, తాండూర్**



తాండూర్ ఐబీలో పటాకులు కాల్చుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

# మ్యానిఫెస్టో జోర్దార్

- ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీ
- ప్రకటనపై సబ్బండవర్గాల హర్షాతిరేకాలు.. పటాకులు కాల్చి సంబురాలు
- అర్హులైన మహిళలకు గౌరవ భృతి.. మహిళా సంఘాలకు భవనాలు
- పేదలకు ఇండ్ల స్థలాలు, గిరిజనేతరులకు పోడు పట్టాలు, అసైన్డ్ భూములకు పట్టాలు

## సకల జనులకు ఆమోదయోగ్యంగా బీఆర్ఎస్ ప్రణాళిక

## కేసీఆర్ బీమా, పింఛన్లు, రైతుబంధు, ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ పెంపు

మంచిర్యాల ప్రతినిధి/కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 15(నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా మ్యానిఫెస్టోను ప్రకటించారు. పేద, మధ్య తరగతి ప్రజలు, అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ, అందరి బాగోగులను లెక్కలోకి తీసుకొని అద్భుతమైన ఎన్నికల హామీలను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం, దాన్ని పేదలకు పంచడమే ముందు నుంచి తమ విధానమన్న ముఖ్యమంత్రి కేసీఆర్.. అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం ఉన్న పథకాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి దీమా'' పేరిట తెల్ల రేషన్ కార్డు ఉన్న దాదాపు 93 లక్షల పేద కుటుంబాలకు ఎల్ఐసీ ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా, అన్నపూర్ణ పేరిట రేషన్ కార్డు ఉన్న వారందరికీ ఏప్రిల్, మే నెలల నుంచి సన్న బియ్యం, ఆసరా పింఛన్లు రానున్న ఐదేళ్లలో రూ.5 వేలు, దివ్యాంగుల పింఛన్లు రూ.6 వేలకు పెంపు, వ్యవసాయ స్థిరీకరణ యథావిధిగా కొనసాగించేందుకు రానున్న ఐదేళ్లలో రైతుబంధు రూ.16 వేలకు పెంపు, సౌభాగ్యలక్ష్మి కార్యక్రమం కింద అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3 వేల గౌరవ భృతి, పేద మహిళలకు, అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు రూ.400లకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ వర్తింపు రూ.15 లక్షలకు పెంపు వంటివి జర్నలిస్టులకు వర్తింపు, హైదరాబాద్‌లో మరొక లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు, అగ్రవర్ణ పేదలకు రాష్ట్రంలో 119 రెసిడెన్షియల్ స్కూల్స్, మహిళ స్వశక్తి గ్రూప్‌లకు దశలవారీగా పక్కా బిల్డింగ్‌లు, అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ, అసైన్స్ ల్యాండ్స్‌పై ఆంక్షలు ఎత్తివేసి పట్టాదారు హక్కుల కల్పన, గిరిజనేతరులకు పోడు పట్టాలు, సీపీఎస్ పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులను ఓపీఎస్‌కు మార్చడానికి అధ్యయన కమిటీ ఏర్పాటు మొదలైన అంశాలన్నీ మ్యానిఫెస్టోలో ఉన్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందరినీ దృష్టిలో ఉంచుకొని ఎవరికీ ఏం కావాలో తెలుసుకొని బీఆర్ఎస్ హామీలు ఇచ్చిందంటున్నారు.



రెబ్బెనలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

### దుర్గం చిన్నయ్య హ్యాట్రిక్ సాధిస్తారు..



కేసీఆర్ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి 105 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడం గొప్ప విషయం. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకునే నిర్ణయాలు ప్రత్యర్థులకు అందనంత దూరంలో ఉంటాయి. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి మళ్లీ బెల్లంపల్లి ఎమ్మెల్యేగా దుర్గం చిన్నయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో రాష్ట్రంలో గులాబీ జెండా ప్రభంజనం సృష్టిస్తుంది. బంగారు తెలంగాణ సాధించిన సీఎం కేసీఆర్‌కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. రాష్ట్రంలో, బెల్లంపల్లి నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించి, హ్యాట్రిక్ సాధిస్తుంది.

**- ఎలుక వెంకటేశ్, కొత్తపల్లి, తాండూర్**

### మహిళా సంఘాలకు జీవన భృతి హర్షం..



జైనూర్, అక్టోబర్ 15 : మాది విజయ మహిళా సంఘం. పొట్ట కూటి కోసం పడరానిపాట్లు పడుతున్నాం. దైనందిన జీవనంలో బతుకుదెరువు కోసం కూలీనాలీ చేయడం, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కుటుంబాన్ని పోషించుకోవడం చాలా ఇబ్బందిగా ఉండేది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు తమను ఆదుకోవాలని మహిళా సంఘాల ద్వారా విజ్ఞప్తి చేసినం. అయినా వారు పట్టించుకోలేదు. దీంతో మా బతుకులపై కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లింది. సీఎం కేసీఆర్ తన మ్యానిఫెస్టోలో మహిళా సంఘాలకు 3000 వేల భృతి ప్రకటించి, పుణ్యం కట్టుకున్నారు. మరోసారి వారి కారు గుర్తుకు ఓటేస్తం. జై తెలంగాణ.

**- ముండే వర్షా, లేండిగూడ గ్రామం, జైనూర్**

### ప్రతీ పథకం పేదల కోసమే..



కోటపల్లి, అక్టోబర్ 15 : కేసీఆర్ సార్ మ్యానిఫెస్టో పేదల సంక్షేమం కోసం రూపొదించినదే. మా బతుకులను మార్చేందుకు కొత్త కొత్త పథకాలను తీసుకువస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రైతు బీమా లెక్క కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా ప్రవేశపెట్టి రూ.5లక్షల బీమా చెల్లించేలా నిర్ణయం తీసుకోవడం మాలాంటి పేదల జీవితాలకు వరంలాంటింది. దీంతో పాటు ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టడం ద్వారా మేం కూడా సన్నబియ్యంతో అన్నం తినే రోజులు రానున్నాయి. అలాగే పేద మహిళలకు రూ.3వేలు ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉంది. కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని గడుపుతూ పిల్లలను చదివిస్తున్న మా లాంటి పేద కుటుంబాలకు ఈ మేనిఫెస్టోతో లబ్ధి చేకూరుతుంది. మా గ్యాస్ సిలిండర్ లేదు. కేసీఆర్ సార్ రూ.400కే సిలిండర్ ఇస్తామంటున్నరు. మేము కూడా గ్యాస్ తీసుకొని కట్టెల పొయ్యిని పక్కన పెడ్తం.

**- గడిపెల్లి సుజాత-రమేశ్, పారుపల్లి (కోటపల్లి)**